క్లుప్తంగా

గృహనిర్బంధం బాధాకరం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గౌన్ల నిరంజన్‌గౌడ్



గృహ నిర్బంధంలో నిరంజన్‌గౌడ్

మొయినాబాద్‌రూరల్: సమస్యల పరిష్కారానికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా గృహ నిర్బంధం చేయడం బాధాకరమని యువజన మండల అధ్యక్షుడు గౌన్ల నిరంజన్‌గౌడ్ పేర్కొన్నారు. మొయినాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నక్కలపల్లి నిరంజన్‌గౌడ్‌ను అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా మొయినాబాద్ పోలీసులు గృహ నిర్బంధం చేశారు.

నిరుపేదలను ఆదుకుంటాం

సర్పంచ్ బసిరెడ్డి పద్మ



ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్

షాద్‌నగర్: నిరుపేదలను అన్ని విధాలుగా ఆదుకుంటామని సర్పంచ్ బసిరెడ్డి పద్మ అన్నారు. కంసాన్‌పల్లికి చెందిన నిరుపేద మిద్దె కృష్ణయ్య ఇంటి నిర్మాణానికి సర్పంచ్ బసిరెడ్డి పద్మ, మాజీ వైస్ ఎంపీపీ నరేందర్‌రెడ్డిలు రూ.27వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, బాలవర్ధన్‌రెడ్డి, గొల్ల వెంకటయ్య, రవి, యాదయ్య, కుమార్, కృష్ణయ్య, లవ్ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్య రక్షణకు చర్యలు



మొయినాబాద్‌రూరల్: విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మొయినాబాద్‌రూరల్: విద్యార్థులు ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి అన్నారు. గురువారం మండల పరిధిలోని తోల్‌కట్ట సమీపంలో గల గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో వైద్య శిబిరాన్ని పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు కంటి, ముక్కు, చెవి, గొంతు, ఆస్తమా, తెల్లమచ్చలు, చర్మవ్యాధి, హిమోగ్లోబిన్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు వైద్య పరీక్షలు చేయిస్తున్నామన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐ ప్రతాప్‌లింగం

షాద్‌నగర్‌రూరల్: ఫొటోగ్రాఫర్ యూనియన్ జిల్లా మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం పట్టణ సీఐ ప్రతాప్‌లింగం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, జట్టు అనిల్‌కుమార్, రాము, రాజు, జగన్, జహీర్, శ్రీశైలం, బాలకృష్ణ, జగన్, జమీల్, శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు కూలిపోయిన బాధితులకు ఆర్థిక సాయం



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

షాద్‌నగర్‌రూరల్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిన బాధిత కుటుంబాలకు బీఆర్‌ఎస్ నేతలు ఆర్థిక సాయం అందజేశారు. యువనేత మురళీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం మేళ్లగూడ తండా, వెంకన్నగూడ తండా, వెలిజర్ల, గంట్లవెళ్లి, కొందన్నగూడ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం 45 కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయడంతో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఖాజా ఇద్రీస్ అహ్మద్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, లక్ష్మినర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, పాపయ్య, రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



కొందుర్గు: చౌదరిగూడలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ రవీందర్ యాదవ్



చేవెళ్ల: కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కేశంపేట: రైతుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ ఎల్గనమోని రవీందర్ యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ చేయడంతో మండల కేంద్రంలో గురువారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, తలసాని వెంకట్‌రెడ్డి, నవీన్‌కుమార్, ఆంజనేయులు, విష్ణువర్ధన్‌రెడ్డి, వర్కాల లక్ష్మీనారాయణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గులో..

కొందుర్గు: కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల్లో పాలాభిషేకం చేశారు. పీఏసీఎస్ చైర్మెన్ దామోదర్ రెడ్డి, కొందుర్గు వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, సయ్యద్ హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో..

నందిగామ: నందిగామ, చేగూరులోని పీఏసీఎస్ ఎదుట బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు సంబరాలను నిర్వహించారు. జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్, పీఏసీఎస్ చైర్మన్లు అశోక్, రాజ్‌గోపాల్, మంజుల, సర్పంచులు వెంకట్ రెడ్డి, అశోక్, కుమార్, పాల్గొన్నారు.

చేవెళ్లలో..

చేవెళ్ల: రైతుల పక్షపాతిగా కేసీఆర్ నిలుస్తున్నాడని చేవెళ్ల మండల రైతు సమన్వయ సమితి మండల నాయకులు బర్కల రాంరెడ్డి, నాగార్జున్‌రెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకటరంగారెడ్డిలు అన్నారు. మండలపార్టీ అధ్యక్షుడు పి. ప్రభాకర్, సీనియర్ నాయకులు ఎం. రమణారెడ్డి, మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ బి. నర్సింలు, డైరెక్టర్ క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకర సమాజ స్థాపనే లక్ష్యం

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



చిన్నారులకు నులిపురుగుల మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొత్తూరు: ఆరోగ్యకర సమాజ స్థాపనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పేర్కొన్నారు. కొత్తూరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు వేశారు. మల విసర్జనకు వెళ్లిన తర్వాత తప్పని సరిగా చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని సూచించారు.

మెట్రోతో నియోజకవర్గం మరింత అభివృద్ధి..

షాద్‌నగర్ పట్టణం వరకు మెట్రోరైలు విస్తరణతో అన్ని గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. షాద్‌నగర్‌కు మెట్రో రైలు మంజూరుతో పాటు రైతు రుణ మాఫీ చేసినందుకు పలువురు నాయకులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఇప్పటికే నియోజకవర్గంలో వందల సంఖ్యలో పరిశ్రమలు ఉండగా మరిన్ని నెలకొల్పే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ గణేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, వైస్ చైర్మన్ రవీందర్, ఎంఈవో కృష్ణారెడ్డి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ జయలక్ష్మీ, ఎమ్మె సత్యనారాయణ, దేవేందర్‌యాదవ్, కోస్గి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ



మొయినాబాద్ తహసీల్దార్‌గా గౌతం



షాద్‌నగర్‌రూరల్: పార్థసారథి



చేవెళ్ల: తహసీల్దార్ కృష్ణను అభినందిస్తున్న సిబ్బంది, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్



శంకర్‌పల్లి: సురేందర్

మొయినాబాద్: మొయినాబాద్ తహసీల్దార్‌గా కె.గౌతం బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన అశోక్ కుమార్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని కీసర తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ఉప్పల్ తహసీల్దార్‌గా పనిచేసిన గౌతం ఇక్కడికి బదిలీపై వచ్చారు. గురువారం బాధ్యతలు చేపట్టారు.

ఫరూఖ్‌నగర్ తహసీల్దార్‌గా పార్థసారథి

షాద్‌నగర్‌రూరల్: ఫరూఖ్‌నగర్ మండల తహసీల్దార్‌గా పార్థసారథి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన గోపాల్ బదిలీపై కందుకూరుకు వెళ్లారు. మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్‌గా పని చేసిన పార్థసారథిని బదిలీ పై ఫరూఖ్‌నగర్‌కు పంపించారు. అదేవిధంగా బదిలీపై వెలుతున్న తహసీల్దార్ గోపాల్‌కు సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి తహసీల్దార్‌గా సురేందర్ నియామితులయ్యారు. గురువారం జిల్లా కలెక్టర్ హరీష్ నియామక పత్రాన్ని అందజేశారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా నుంచి బదిలీపై శంకర్‌పల్లికి వచ్చారు. శంకర్‌పల్లి తహసీల్దార్‌గా పని చేసిన నయిముద్దీన్ హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయానికి బదిలీ చేశారు.

చేవెళ్ల తహసీల్దార్‌గా కృష్ణ

చేవెళ్ల: చేవెళ్ల తహసీల్దార్‌గా కృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది సన్మానించి స్వాగతం తెలిపారు. చేవెళ్లలో పనిచేసిన వైస్ శ్రీనివాస్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో కృష్ణను పంపించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, విశ్వంలు నూతన తహసీల్దార్‌ను సన్మానించారు.

సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి

సర్పంచ్‌ల సంఘం మహిళా అధ్యక్షురాలు దారెడ్డి శోభ



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దారెడ్డి శోభ

మొయినాబాద్‌రూరల్: సీఎం కేసీఆర్‌తోనే మారుమూల ప్రాంతాల్లోని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మహిళా అధ్యక్షురాలు దారెడ్డి శోభావెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చాకలిగూడ గ్రామంలో జిల్లా పరిషత్, ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామాలతో పాటు అనుబంధ గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. రానున్న ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయంతో కేసీఆర్ సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ సిద్ధయ్య, వార్డు సభ్యులు బుచ్చమ్మ, లక్ష్మినారాయణ, జంగారెడ్డి, మల్లేష్, చంద్రయ్య, దర్శన్‌గౌడ్, లక్ష్మయ్య, సుధాకర్‌గౌడ్, మహేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పోరాట ఫలితమే రుణమాఫీ

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్



బస్తీబాటలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్: కాంగ్రెస్ పోరాటఫలితంగానే రుణమాఫీ చేశారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. గురువారం షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య బస్తీబాట నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కొన్నేళ్లుగా కాంగ్రెస్ రైతుల పక్షాన పోరాటం చేసిందని గుర్తు చేశారు. కాంగెస్ చేసిన ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాల వల్లే బీఆర్‌ఎస్ ప్రభుత్వం దిగి వచ్చిందన్నారు. రైతులు తీసుకున్న రుణాలపై వడ్డీని కూడా ప్రభుత్వం మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాబర్‌ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, నలమోని శ్రీధర్, ముబారక్, రాజు, తుపాకుల శేఖర్, షర్ఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం



పలుగుట్ట గ్రామంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు

చేవెళ్ల: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, పలుగుట్ట సర్పంచ్ జనార్దన్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం సమన్వయ సమితి అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్‌లు పేర్కొన్నారు. పలుగుట్ట గ్రామంలో గురువారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ గ్రామాన కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. పార్టీకోసం పనిచేసేవారిని పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని, వారికి సముచిత స్థానం కల్పిస్తారని చెప్పారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మల్గారి నర్సింహ్మారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా రామ్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడిగా పి. బుచ్చిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడిగా వి. పోచయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మార్కలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, డి. సంజీవరెడ్డి, పెంటయ్యగౌడ్, మాజీ సర్పంచ్ నర్సింలు, రాంరెడ్డి, జీఎం నరసింహారెడ్డి, బోజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఏసీపీగా ప్రశాంత్‌రెడ్డి



చేవెళ్ల ఏసీపీ పి ప్రశాంత్‌రెడ్డి

చేవెళ్ల: చేవెళ్ల ఏసీపీగా పి. ప్రశాంత్‌రెడ్డి గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. చేవెళ్ల ఏసీపీ కార్యాలయంలో పాత ఏసీపీ ప్రభాకర్ స్థానంలో కొత్తగా వచ్చిన ప్రశాంత్‌రెడ్డికి బాధ్యతలను అప్పగించారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఏసీపీ ప్రభాకర్ బదిలీ పెట్టుకోవడంతో ఆయన స్థానంలో ఇంటెలిజెన్స్ నుంచి ప్రశాంత్‌రెడ్డికి చేవెళ్ల ఏసీపీగా విధులు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా చేవెళ్లలోని శ్రీలక్ష్మివేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం ఏసీపీ కార్యాలయంలో ఛార్జి తీసుకున్నారు. చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్ పోలీస్ అధికారులు ఏసీపీకి స్వాగతం పలికారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌యాదవ్



సభ్యత్వ నమోదు అందజేస్తున్న గోవర్ధన్ యాదవ్

షాబాద్: విద్యారంగ సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పనిచేస్తున్న పీఆర్టీయూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌యాదవ్ పేర్కొన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని బాలికల, బాలుర, హైతాబాద్, పోతుగల్, తాళ్లపల్లి, సర్దార్‌నగర్, రేగడిదోస్వాడ, కేజీబీవీ పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మధ్యాంతర భృతిని ప్రకటించి, పీఆర్‌సీ కమిటీని వెంటనే నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన్, కృష్ణ, గౌరవ అధ్యక్షుడు యాదయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నర్సింహులు, అంజయ్య, మొయినాబాద్ అధ్యక్షుడు బందయ్య, ఉపాధ్యాయులు డేవిడ్‌రెడ్డి, రవి, లక్ష్మణ్, జయరాజ్, ప్రభాకర్‌రెడ్డి, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్య సంరక్షణకు చర్యలు



షాద్‌నగర్‌లో విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న సిబ్బంది



మొయినాబాద్: నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న ఎంపీపీ నక్షత్రం, జెడ్పీటీసీ శ్రీకాంత్

షాద్‌నగర్: పిల్లల ఆరోగ్య సంరక్షణకు వైద్యశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నివారణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో డాక్టర్ జయలక్ష్మి మాట్లాడారు. కడుపులో నులిపురుగులు ఏర్పడితే రక్తహీనత ఏర్పడటంతో పాటుగా, ఆకలి లేకపోవడం, బలహీనత, వ్యాధి నిరోధకశక్తి తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కొందూటి నరేందర్, జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, కౌన్సిలర్ చెట్ల పావని, ఎంఈఓ శంకర్‌రాథోడ్, హెచ్‌ఎం శివకుమారి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, చంద్రకళ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: నులిపురుగుల నివారణ మాత్రలను పిల్లలకు తప్పనిసరిగా వేయించాలని ఎంపీపీ గునుగుర్తి నక్షత్రం, జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్ అన్నారు. చిలుకూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు సర్పంచ్ గునుగుర్తి స్వరూప, మండల వైద్యాధికారి వాణి, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వార్డు సభ్యురాలు పద్మ, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఆంద్రూ, జయవంత్, తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో...

శంకర్‌పల్లి: చిన్న పిల్లలకు తప్పని సరిగా నులి పురుగుల మందులను వేయించాలని శంకర్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మెన్ వెంకట్‌రాంరెడ్డి పేర్కొన్నారు. శంకర్‌పల్లి ఆదర్శ ఆపాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి ఆరోగ్య కేంద్రం డాక్టర్ రేవతిరెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్ రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పశుపోషణలో జాగ్రత్తలు అవసరం



పెద్దమంగళారంలో టీకా వేస్తున్న దేవిరెడ్డి

మొయినాబాద్: పశుపోషణలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని మండల పశువైద్యాధికారి దేవి రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్దమంగళారంలో గురువారం పశువులకు గాలికుంటు నివారణ, చర్మవ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం మొదలవడంతో పశువులకు వివిధ రకాల రోగాలు వచ్చే అవకాశం ఉంటుందని, వాటి నివారణకోసం ముందు జాగ్రత్త కోసం టీకాలు, మందులు వేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

షాబాద్‌లో..

షాబాద్: పశువులకు తప్పనిసరిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని షాబాద్ పశువైద్యాధికారి డాక్టర్ స్రవంతి అన్నారు. కుమ్మరిగూడ, కక్కులూర్ గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.

విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

శంకర్‌పల్లి మండల విద్యాధికారి అక్బర్



ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న మండల విద్యాధికారి అక్బర్

శంకర్‌పల్లి: పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని శంకర్‌పల్లి మండల విద్యాధికారి అక్బర్ పేర్కొన్నారు. తొలిమెట్టు శిక్షణలో భాగంగా గురువారం శంకర్‌పల్లి ఆదర్శ పాఠశాలలో తెలుగు భాష యందు రెండు రోజుల శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువున్నందునా వారికి గుణాత్మకత విద్యను అందించాలని శిక్షణకార్యక్రమానికి వచ్చిన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ నరహరి, పర్వేద ప్రధానోపాధ్యాయుడు సురేందర్‌రెడ్డి, జనవాడ నోడల్ ఆఫీసర్ సంజీవ, రిసోర్స్ పర్సన్ నారాయణ, వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన



పత్తి పంటను పరిశీలిస్తున్న రాగమ్మ

మొయినాబాద్‌రూరల్: కనకమామిడి, అప్పారెడ్డిగూడ గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరి, పత్తి, మొక్కజొన్న, కంది పంటలను వ్యవసాయ అధికారి రాగమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంటల విషయంలో అధికారుల సలహాలు, సూచనలను పాటించినప్పుడే నష్టాలు రాకుండా లాభాల బాటలో పయనిస్తారని ఆమె చెప్పారు. ఏవోలు, రైతులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

షాబాద్: పంటలు నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం షాబాద్‌లో భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు, రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది ఎకరాల్లో వరి, మొక్కజొన్న, మిర్చి, పత్తి, కూరగాయలు, ఇతర పంటలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఎకరానికి రూ. 20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం అమలు చేయనందునే రైతులు నష్టపోయారని జిల్లా కార్యదర్శి సామ నారాయణరెడ్డి అన్నారు. మండల అధ్యక్షుడు యాదవరెడ్డి, చంద్రబాబు, పాల్గొన్నారు.

ఆలూరులో భజన మండలి పోటీలు

చేవెళ్ల: భజన మండలి పోటీలతో ప్రజల్లో ఆధ్యాత్మికత పెంపొందుతుందని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఆలూరు గ్రామంలో గురువారం జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భజన మండలి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను తన తండ్రి శతజయంతి సందర్భంగా పార్లమెంట్ పరిధిలో క్లస్టర్ల వారీగా నిర్వహిస్తున్నారన్నారు. ఆలూరు, ఖానాపూర్, మీర్జాగూడ, బస్తేపూర్, అంతారం గ్రామాలకు చెందిన భజన మండలి సభ్యులు పాల్గొని వారి భజన పాటలతో అలరించారు.